క్లుప్తంగా

స్నేహితుని కుటుంబానికి చేయూత



లింగాలఘణపురం: మండలంలోని బండ్లగూడేనికి చెందిన చల్లా విజయ్‌కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గురువారం ఆయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు 1996–1997 పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.40వేల సాయం అందించారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

జఫర్‌గఢ్‌లో..



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితుడు, న్యాయవాది గుర్రపు కృష్ణమూర్తి పంపిన రూ.10 వేల సాయం పద్మశాలీ సంఘం నాయకులు బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడాల సోమనారయణ, టౌన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఈరబత్తిని అంజయ్య, బైరి రవి, సిహెచ్ అశోక్, విజయ్‌కుమార్, కోడెం అంజయ్య, బైరి అనిల్ ఉన్నారు.

రాజవరంలో..



చిల్పూరు: రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న 2009–10 పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల సాయం అందజేశారు. జక్కుల రాజశేఖర్, సుధాకర వెంకటేష్, రాజేందర్, హరికృష్ణ ఉన్నారు.

అభినందనీయం



దేవరుప్పుల: ఓనమాలు నేర్పిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల తోడ్పాటు అభినందనీయమని హెచ్‌ఎం అంబటి అంజయ్య అభినందించారు. గురువారం మండలంలోని రెండు ప్రాథమిక పాఠశాలలకు చెందిన 70 మందికి 2006–07 పూర్వవిద్యార్థులు షూ పంపిణీ చేశారు. హరిజన కాలనీ పాఠశాల హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకు మెటీరియల్ ఇవ్వాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేష్‌రెడ్డి

జఫర్‌గఢ్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు తక్కువ ధరలకు ఇసుక, సిమెంట్, ఐరన్, కంకర ఇవ్వాలని తహసీల్దార్ బైరెడ్డి రాజేష్‌రెడ్డి సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ధరల నియంత్రణపై వివిధ షాపుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ధరల విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. తక్కువ ధరలకు ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్ అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుమన్, వివిధ శాఖల అధికారులు, వివిధ షాపుల యాజమానులు పాల్గొన్నారు.

'బ్రిడ్జి నిర్మించకుంటే ఉద్యమం తీవ్రతరం'

జనగామ రూరల్: మండంలోని గానుపహడ్, చీటకోడూర్ బ్రిడ్జి నిర్మించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని సీపీఐ నాయకుడు ఆదిసాయన్న, బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ యాకూబ్ పాషా అన్నారు. గానుగుపాడు, చీటకోడూర్ వంతెన పనులను పూర్తి చేయాలని కోరుతూ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి యాసరపు కరుణాకర్, ఇరుగు సిద్దులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. దీక్షను సందర్శించి వారు మాట్లాడారు. బాలరాజు, రవి రమేష్, మల్లేశం, శ్యామ్ పాల్గొన్నారు.

ఐరిస్‌తో పింఛన్ల పంపిణీ

- ప్రయోగాత్మకంగా 'చేయూత పింఛన్' యాప్

లింగాలఘణపురం: పింఛన్ల పంపిణీని ప్రభుత్వం ఈ నెల ప్రయోగాత్మకంగా ఐరిస్ (కంటి చూపు) విధానంలో చేపట్టింది. గతంలో బయోమెట్రిక్‌తో లబ్ధిదారుల వేలిముద్రలు పడితేనే పింఛన్ ఇచ్చేవారు. 2జీ నెట్‌వర్క్‌కు సంబంధించిన డివైజ్ ఉండడంతో నెట్‌వర్క్ సరిగ్గా ఉండనిచోట పంపిణీ చేసేందుకు చాలా సమయం పట్టేది. దీంతో పెన్షన్‌దారులు గంటల తరబడి వేచి చూసేవారు. ప్రస్తుతం ఐరిస్, ముఖచిత్ర ఆధారంతో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేయూత పెన్షన్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో సంబంధిత పోస్ట్‌మెన్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధిదారులు పింఛన్ నంబర్‌ను నమోదు చేస్తారు. దీంతో పింఛన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉండడంతో వెంటనే ఫొటో అడుగుతుంది. లబ్ధిదారుల ఫొటో, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫొటో మ్యాచ్ అయితేనే డబ్బులు చెల్లింస్తారు. ఈ విధానంలో 5జీ నెట్‌వర్క్‌తో వెంటనే డబ్బులు చెల్లించే అవకాశం ఉంటుంది. ఇది సక్సెస్ అయితే 5జీ నెట్‌వర్క్ సంబంధించిన డివైజ్‌ను పోస్ట్‌మెన్లందరికీ అందజేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం జూలైలో పంపిణీ చేస్తున్న పింఛన్లు 29 నుంచి మొదలుపెట్టారు. అంధులు ఎవరైనా ఉంటే వారికి బయోమెట్రిక్ విధానంలోనే ఇవ్వనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామకృష్ణ తెలిపారు.



నాగారంలో ముఖచిత్రం ఆధారంగా పింఛన్ ఇస్తున్న పోస్ట్‌మెన్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

జనగామ: పట్టణంలోని 7, 8వ వార్డుల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ భూమి పూజలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డుల అధ్యక్షులు కడారి ప్రవీణ్ కుమార్, ఆరెళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, వంగాల కళ్యాణి మల్లారెడ్డి, జమాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, కొమ్మూరి ఆదేశాల మేరకు 21వ వార్డులో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, జిల్లా దిశ కమిటీ మెంబర్ బక్క శ్రీను భూమిపూజ చేశారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మంగ సత్యం, 24వ వార్డు అధ్యక్షుడు నోముల సోమయ్య, సీనియర్ నాయకులు నోముల రాజు గౌడ్, మంగ బాలరాజు, సంపత్ తదితరులు ఉన్నారు.



జనగామ: భూమిపూజలో నాయకులు

గడప గడపకూ సంక్షేమ పథకాలు

బచ్చన్నపేట: ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించడమే సీఎం లక్ష్యమని కొడవటూర్ దేవస్థాన మాజీ చైర్మన్ గాలి కృష్ణ అన్నారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. బాల్నె రమేష్, తిరుపతి, రాజమౌళి, సిద్దారెడ్డి, శంకర్, పాల్గొన్నారు.

ఎరుకల కులస్తుల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: ఎరుకుల కులస్తుల అభివృద్ధికి హక్కుల సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ మహాసభల కరపత్రాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎరుకల వర్గాల హక్కుల కోసంగత 29 సంవత్సరాలుగా పోరాటలు, ఉద్యమాలు చేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ సేవాలను కొనియాడరు. ఎరుకుల కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం మద్దతు ఉంటుందని తెలిపారు. ఎరుకల సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ నాయకులు దేవరాయ సాయిలు,వెంకన్న, అంగడి సోమనర్సయ్య పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

మూడో తరగతినుంచే హిందీని ప్రవేశపెట్టాలి

జనగామ రూరల్: మూడో తరగతి నుంచే హిందీని ప్రవేశపెట్టాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ పాఠశాల సముదాయ సమావేశం హిందీ భాషోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కాగా, ఇటీవల నూతనంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వేణుగోపాల్‌ను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ భాష హిందీని ఆ హిందీ ప్రాంత రాష్ట్రాల్లో మూడో తరగతి నుంచే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో సైతం తెలుగు, హిందీ భాషోపాధ్యులను నియమించాలని కోరారు. త్వరలో జరగబోయే ప్రమోషన్లలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులకు అర్హత కలిగిన జిల్లాలో మిగిలిన భాషా పండితులతోనే భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో జనగామ, లింగాలఘణపురం, బచ్చన్నపేట మండలాల హిందీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రంలోని రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసి మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరాల చంద్రబాబు, మునిగెల రమేశ్ అన్నారు. గురువారం పాలకుర్తి రిజర్వాయర్ పనులు పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఏళ్లు గడుస్తున్నా.. పాలకులు రిజర్వాయర్ పనుల్ని పట్టించుకోవడంలేదన్నారు. 2009లో శంకుస్థాపన చేసినా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, 2019లో చెరువుకు గండి తీయడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఏడాదికి సుమారు 20 లక్షల మంది మత్స్యకారుల సొసైటీ నష్టపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని కోరారు. లేకపోతే మత్స్యకారులతో పాటు రైతాంగాన్ని కలుపుకొని ఆందోళనలు చేపడాతమని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దాసరి మధు, పంగ సైదులు, నీరటి సోమయ్య, మొగిలి వేణు, మోకాటి యాదగిరి, నారబోయిన రాజు, దేశబోయిన అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు.



రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం నాయకులు

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యారంగ సమస్యల్ని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సుమ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్నరాథోడ్, నాయకులు రవళి, సుస్మిత, వినీత, నందిని, రమ్య, రవళిక, అఖి, కీర్తి, ప్రకాష్, శ్రావణి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుమ

ఉపాధ్యాయుడికి విద్యార్థుల ఆత్మీయవీడ్కోలు



జనగామ రూరల్: వడ్లకొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మహ్మద్ తహసీన్ పదవీ విరమణ పొందారు. కాగా, గురువారం పాఠశాల నుంచి వెళ్తున్న ఉపాధ్యాయుడిని విద్యార్థులు ఆత్మీయంగా డప్పుచప్పుళ్లతో రోడ్డు వరకు వీడ్కోలు పలికి బాధగా వెనుదిరిగారు. ఉపాధ్యాయుడితో విద్యార్థులకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.కవిత, బి.శ్రీనివాస్, నిమ్మరాంరెడ్డి, మాధవీలత, రాజశ్రీ, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో సంతోషం

బచ్చన్నపేట: నిరుపేదల కుటుంబాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంతోషాన్ని నింపుతున్నారని రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లి, కేసిరెడ్డిపల్లి, గంగాపూర్, రామచంద్రాపూర్ గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా కింద మంజూరు అయిన ఇందిరమ్మ లబ్ధిదారులకు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కనుకయ్య, మల్లారెడ్డి,ఇంద్రసేనారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, హరి ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు

జనగామ రూరల్: కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు ఉంటుందని గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం జె. లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు అన్నారు. బుధవారం రాత్రి ఆశ్రమ పాఠశాలలో పని చేసిన పోరిక రతన్‌సింగ్ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సారయ్య శ్రీరాములు, సామజిక వేత్త భాష్యం శేషాద్రి, టీడబ్ల్యూటీయూ రాష్ట్రబాద్యులు దారావత్ రాజు, వేణు గోపాల్, కిష్ట, తదితరులు రతన్‌సింగ్‌ను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రతన్‌సింగ్ గిరిజన విద్యార్థుల జీవితాలను గొప్పగా తీర్చి దిద్దారని ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు పోరిక గోవిందనాయక్, రాంకుమార్, రేఖ, నవీన్ కుమార్, ఉపేందర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమస్యలు పరిష్కరించాలి



జనగామ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో స్థానికంగా పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మరిగడి గ్రామంలో పార్టీ మండల స్థాయి శిక్షణా తరగతులు గురువారం మండల కార్యదర్శి బోడ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచ్‌లు లేక పాలన అస్తవ్యస్థంగా మారిందని, ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి పెద్దదిక్కు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయన్నారు. సాంబరాజు యాదగిరి, పోత్క నూరి ఉపేందర్ , మీట్యనాయక్, సాంబరాజు దుర్గాప్రసాద్, తాండ్ర ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

రేపు మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 2న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్: పెంబర్తి మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అర్హులైన అభ్యర్థుల నుంచి అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.భాగ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లిష్ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యూజీసీ నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు ఈనెల 4వ తేదీ లోపు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 7013310928, 9441255110 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన తీగల సోమయ్య అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి పరామర్శించారు. పల్లా వెంట మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, తదితరులు ఉన్నారు.

'ముసాయిదా చట్టాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి'

జఫర్‌గఢ్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ, మార్కెట్ ముసాయిదా చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. తమ్మడపల్లి (జి) గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పునూతల సోమయ్య సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.



చందునాయక్‌తో నాయకులు

వంతెనను ప్రారంభించాలి



నిరసన తెలుపుతున్న సేవాలాల్ సేన

రఘునాథపల్లి: మేకలగట్టు గ్రామ సమీపంలో రెండేళ్ల క్రితం పూర్తి చేసిన వంతెనను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకరావాలని సేవాలాల్ సేన గ్రామ అధ్యక్షుడు భూక్య కుమార్ అధికారులకు డిమాండ్ చేశారు. గురువారం వంతెన సమీపంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వంతెన నిర్మాణం పూర్తి అయినప్పటికి ట్రాన్స్‌కో, ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో 11 కేవీ తీగలు తొలిగించక పోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాక వర్షాకాలంలో వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వినియోగం లోకి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుమార్, శేఖర్, శ్రీకాంత్, గణేష్, రవి, దేవేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

నర్మెట: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని వెల్దండ రిజర్వార్ నుంచి ఓపెన్ కెనాల్స్‌కు పార్టీ శ్రేణులతో కలసి గురువారం నీటిని విడుదల చేసిన సంధర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని అమ్మాపురంతో పాటు తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి, తరిగొప్పుల రైతులకు సాగునీరందుతుందని ఆయన తెలిపారు. నీటి విడుదలకు చొరవ చూపిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఈసందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, నాయకులు బైరగోని అంజయ్య, బాల్‌సింగ్ నాయక్, చెవుల పరశురాములు, వంగ భూపాల్ రెడ్డి, బుర్రా నరేష్ గౌడ్ పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న గంగం నర్సింహారెడ్డి

సోమనాథుడి స్మృతి వనంపై ప్రభుత్వం నిర్లక్ష్యం



సోమనాథుడి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి టౌన్: ప్రభుత్వ నిర్లక్ష్యంతో మండల కేంద్రంలోని తొలి తెలుగు విప్లవ కవి, బసవ పురాణం గ్రంథకర్త పాల్కురికి సోమనాథుడి గుర్తుగా నిర్మించిన స్మృతి వనం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. గురువారం సోమనాథుడి స్మృతి వనంను బీఆర్ఎస్ నాయులు సందర్శించి పరిశీలించారు. అనంతరం నాయకులు చీపుర్లతో ఊడ్చి శుభం చేసి సోమనాథుడి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నల్లా నాగిరెడ్డి, బొబ్బల అశోక్‌రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, కారుపోతు వేణు, మహేందర్‌నాయక్, కోల నారాయణ, దొందమల్ల గణేష్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

5న బోనాల పండుగ

కొడకండ్ల: అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసం రెండో మంగళవారం 5వ తేదీన కొడకండ్లలో ముత్యాలమ్మ కాలభైరవస్వామి బోనాల పండుగను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు గంగపుత్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగరం శ్రీనివాస్, ధర్మేంద్రకుమార్ తెలిపారు. ప్రజలంతా వేడుకల్లో పాల్గొని ఆచార సాంప్రదాయాలకనుగుణంగా మొక్కులు చెల్లించుకొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైన పల్లెలు

- చెత్తతో నిండిన గ్రామాలు
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

లింగాలఘణపురం: కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ నిర్వీర్యమయ్యాయని, పూర్తిగా చెత్తతో నిండి పాలన పడకేసిందని, నిధులు లేక తల్లడిల్లుతున్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. గురువారం మండలంలో ఊరూరా బీఆర్ఎస్ సంక్షేమాలు–ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు, పటేల్‌గూడెంలలో పర్యటించారు. ఈ సందర్భంగా పటేల్‌గూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయడంలేదని, అంతేకాకుండా నిధుల లేమితో పల్లెల్లో తాగునీటి సమస్య, వీధిలైట్ల సమస్య, మురికి కాల్వ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి పేరుతో కోట్లాది రూపాయాలు కేటాయించడం జరిగిందని, ఇంటింటికి కేసీఆర్ పథకాలు అందాయని, నేడు ఏ ఒక్క పథకం ప్రతి ఇల్లుకు చేరడంలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో పంచాయతీలు, మండల పరిషత్‌ల్లో గులాబీ జెండా ఎగురుతుందని చెప్పారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ఇప్పటికైనా కడియం రాజీనామా చేయాలి

ఇప్పటికైనా ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో నైతిక విలువ ఉంటే రాజీనామా చేయాలని, కాంగ్రెస్ పార్టీలో చెల్లని పైస అని, ఇటీవల కొండా మురళీ.. కడియం శ్రీహరి చరిత్రను చెప్పారని, అంతకంటే గొప్ప ఇంకా ఏమీ లేదన్నారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, సంపత్, శేఖర్, వీరయ్య, సోమిరెడ్డి, చందు, యాదగిరి, గోపీ, సుధీర్ పాల్గొన్నారు.

'కడియం' చొరవతో రిజర్వాయర్‌లోకి నీళ్లు




గోదావరి జలాలకు పూజలు చేస్తున్న శివకుమార్, వంశీధర్‌రెడ్డి తదితరులు

లింగాలఘణపురం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతోనే మండలంలోని నవాబుపేట రిజర్వాయర్‌లోనికి గోదావరి జలాలు చేరుతున్నాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం నవాబుపేట రిజర్వాయర్‌లోనికి చేరిన నీళ్లలో పూలుచల్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి 31 కిలో మీటర్ల ప్రధాన కాల్వ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని మరమత్తులు చేయించారని, దీంతోనే నేడు నీళ్లు వస్తున్నాయని చెప్పారు. ఈ నీటితో మండలంలో సుమారు ఆరువేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అందుకు ప్రత్యేక కృషి చేసిన ఎమ్మెల్యేకు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. దిలీప్‌రెడ్డి, మూర్తి, మోహన్, శ్రీలతారెడ్డి, నాగేందర్, భాస్కర్, సిద్ధు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

లింగాలఘణపురం: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి(యూఎస్‌పీసీ) చేపట్టే ఉద్యమాలను జయప్రదం చేయాలని జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుడు ఇప్ప రాంరెడ్డి కోరారు. గురువారం నెల్లుట్ల పాఠశాలలో సాంఘిక శాస్త్ర స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో కలిసి యూఎస్‌పీసీ ఉద్యమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న కలెక్టరేట్ ఎదుట, 23వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసాచారి, మధుసూధన్, జగ్గారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దశల వారి పోరాటంలో భాగంగా ఆగస్టు 5న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు నల్లబెట్ల దూడయ్య, బానోతు వసంత్ నాయక్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ధర్నా కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఎంఈఓ నెల్లుట్ల జానకి,కాంప్లెక్స్ హెచ్‌ఎం బానోత్ రవీందర్, నాగార్జున రావు, పుష్పాల సుమలత, రామ్మోహన్, శ్రీనివాస్, సావిత్రి, విజయ, అనిత తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు